www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
సంపుటి : 15
సంచిక : 191
బుధవారం 7, మే 2025
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily






# చేతులెత్తేసిన కాంగ్రెస్

- ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్
- ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి

ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

వివరాలు 2లో

# తెలంగాణ ప్రతిష్టకు భంగం

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



## రేవంత్‌రెడ్డితో
# మాయా తిస్సాఫి భేటి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

# సర్వం సిద్ధం

## మిస్ వరల్డ్ పోటీలకు ముస్తాబ్



- సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న నగరం
- అందాల పోటీలు తెలంగాణకు గర్వమన్న జూపల్లి
- తెలంగాణ సంప్రదాయం నచ్చిందన్న మిస్ ఇండియా నందినీ

8లో

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పోటీల్లో పాల్గొనేందుకు అందాలభామలు భాగ్యనగరానికి చేరుకుంటున్నారు. వందకు పైగా దేశాల నుంచి వచ్చే సుందరీమణులకు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.





# మళ్లీ హైడ్రా దాడులు

పేజీ 2లో

- గచ్చిబౌలీ సంధ్యా కన్వెన్షన్‌లో కూల్చివేతలు
- మైలార్‌దేవ్‌పల్లిలోనూ ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు- అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు.



# ఆర్టీసీ సమ్మె వాయిదా

- ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ
- మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జెఎసి వెల్లడి

పేజీ 2లో

తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్బంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
# ముక్కు సూటి మనిషి

- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్ష కోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కేటీఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు

పేజీ 2లో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు.



# పహల్గామ్ దాడి..మోడీకి ముందే తెలుసు

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు
ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు

పేజీ 2లో



# దివాళా తీసింది తెలంగాణ కాదు..కాంగ్రెస్

పేజీ 3లో

# మళ్లీ హైడ్రా దాడులు

## గచ్చిబౌలీ సంధ్యా కన్వెన్షన్‌లో కూల్చివేతలు

## మైలార్‌దేవ్‌పల్లిలోనూ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు– అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహాయంతో కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు. ఈ కూల్చివేతలు ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ– లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు–, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు– ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు–న్నట్లు– అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహారీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహారీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు. దీంతో ఘటనాస్థలం దగ్గర ఉద్రిక్తత నెలకొంది.

# ఆర్టీసీ సమ్మె వాయిదా

## ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ

## మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జెఎసి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు– ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు– కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగుతుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ– ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు–న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు– సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుధీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు– పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యులర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రి–టైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు– తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు– వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

# పహల్గామ్ దాడి..మోడీకి ముందే తెలుసు

## కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు

## ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖండ్‌లోని రాంచీలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేంద్రప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు.

# చేతులెత్తేసిన కాంగ్రెస్

## ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్

## ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి

**రాజన్నసిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు– గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# తెలంగాణ ప్రతిష్టకు భంగం

## సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది

## కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు– చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ–ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు– ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు–, తర్వాత 8.29 లక్షల కోట్లు– అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉన్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కు సూటి మనిషి

## అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది

## గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు

## ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?

## కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా

## కేటీఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు– మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు– వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు– స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా.మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం మామూనూర్ డివిజన్ పరిధిలోని మామూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా



బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసిపి తిరుపతి ఇన్స్‌స్పెక్టర్లు రమేష్,రాఘవేందర్, మహేందర్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.

# అన్నదానాలు పుణ్యకార్యాలు

## జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి. పాండు, కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి. సాంబశివరావు. ఆధ్వర్యంలో ముకుందాపురం లోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో ఊటుకూరి వెంకాయమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ఊటుకూరు వెంకటేశ్వరరావు. చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎలాంటి బంధువులు అండదండలు లేని అనాథలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య సీనియర్ నాయకులు గారినే శ్రీధర్ చౌడవరపు అనురాధ ఇందిరా అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ. జ్యోతి .పాల్గొన్నారు. రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది...!

# సమాచార హక్కురక్షణ చట్టం నియోజకవర్గ అధ్యక్షుని ఎన్నిక

## హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము మహేష్ నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్.



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచేర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం.ఈ చట్టం 2005లో ఆమోదించబడింది.ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను,జవాబుదారీతనాన్ని పెంచేందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అన్నారు.నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ,అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

## ఎండి. సలీం షరీఫ్, కోదాడ మండల విద్యాధికారి.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సారథ్యంలో "తెలంగాణ రైజింగ్ – యంగ్ ఇండియా" ఉచిత వేసవి శిక్షణ శిబిరం" కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ బాల్యం ఆట, పాట మాట, మంచి నడవడికతో గడపాలని, తెలంగాణ







పాఠశాల విద్యాశాఖ వేసవి సెలవులలో "తెలంగాణ రైజింగ్ – యంగ్ ఇండియా" శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం, ముఖ్యంగా నృత్యం, చిత్రలేఖనం, వాలీబాల్, శాస్త్రీయ వైఖరులు, వ్యక్తిత్వ వికాస నిర్మాణం అంశాల పట్ల శిక్షణ ఇవ్వడం వలన మానసిక, శారీరిక దృఢత్వం ఏర్పడుతుందని, విద్యార్థులకు జీవన నైపుణ్యాలతో మంచి అలవాట్లు, నడవడిక ఏర్పడతాయన్నారు. విద్యార్థులు ఉల్లాసంగా విజ్ఞానంతో వినోదభరితంగా సెలవులను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరానికి హాజరు కావచ్చు అన్నారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వివిధ విభాగాలలో ప్రావీణ్యత కలిగిన వాలంటీర్లతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, వి. మీనాక్షి,ఈ. శ్రీనివాసరెడ్డి, ఏ. పద్మావతి, ఎస్ కె, ఖజామియా, ఎం. జానకి రామ్, బడుగుల సైదులు, సురేషు, శిక్షణ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రతి చివరి గింజ కూడా కొనుగోలు చేస్తాము...!!

## జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్...!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మార్కెట్ యార్డు లో... గానుగు పహాడ్, అడివికేశ్వపూర్, ఎర్రకుంట తండా గ్రామలలో అధికారులతో కలిసి రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను పరిశీలించి అనంతరం తడిసిన ధాన్యాన్ని త్వరగా లిఫ్ట్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్...అదేవిధంగా ఏ గ్రామంలో అయినా రైతులకు అండగా నిలిచి వారికి ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా వర్షం కి తడిసిన ధాన్యాన్ని వెంటనే లిఫ్ట్ చేసి మిగిలి పోయిన ధాన్యాన్ని కూడా తొందరగా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలోవారి వెంట జనగామ ఆర్డీఓ గోపీరామ్, ఎం.ఆర్.ఓ హుస్సేన్... పాల్గొన్ని రైతులకు పలు సూచనలు ఇచ్చరు . ఈ కార్యక్రమంలో ఐకేపీ నిర్వాహకులు, పీఏసీఎస్ అధికారులు, ఏఎంసీ డైరెక్టర్ బన్సీ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, భిక్షపతి, సోముల, నిఖిల్, శ్రీనివాస్, బలరాం, రాజు, రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్ సబ్ యార్డు కోసం కలెక్టర్‌కి వినతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్ధన్నపేట పరధిలోని ఐనవోలు మండలములో రైతుల సౌకర్యార్థము మార్కెట్ సబ్ యార్డు ఏర్పాటు కొరకు 6 ఏకరముల ప్రభుత్వ భూమి కేటాయింపు గురించి మంగళవారం వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య బ్లాక్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్.లు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిన్య కు వినతి పత్రం సమర్పించారు.

# సమ్మర్ క్యాంప్ లో ప్రతి విద్యార్థి పాల్గొనవచ్చు-ఎంఈఓ శ్రీనివాస్

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లాచింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7 నుండి 23 వరకు (15 రోజుల పాటు) సమ్మర్ క్యాంప్ నిర్వహించ బడుతున్నదని ఎంఈఓ శ్రీనివాస్ తెలియజేశారు. వేసవి సమయంలో విద్యార్థులు క్యాంప్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు చేరాలనుకుంటున్న విద్యార్థులు కూడా హాజరు కావచ్చు అని తెలిపారు.క్యాంపు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ఉచితంగా నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, క్రాఫ్ట్, డాన్స్ వంటి అంశాలలో నిపుణులతో శిక్షణ కల్పించబడుతుంది.కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులు శిక్షణ కార్యక్రమానికి ఎలాంటి రుసువు చెల్లించాల్సిన అవసరం లేదని తెలియజేశారు.



# సమాచార హక్కురక్షణ చట్టం నియోజకవర్గ అధ్యక్షుని ఎన్నిక

## హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము మహేష్ నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్.

**హుజూర్ నగర్ రూరల్ అక్షిత న్యూస్**

సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచేర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం.ఈ చట్టం 2005లో ఆమోదించబడింది.ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను,జవాబుదారీతనాన్ని పెంచేందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అన్నారు.నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ,అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా అనురాధ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా ఖమ్మం బార్ అసోసియేషన్ కు చెందిన ఆవుల అనురాధ నియమితులయ్యారు.ఈ మేరకు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల జరిగిన న్యాయవాద సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ పదవికి పోటీ చేసి ఘన విజయం సాధించారు. సోమవారం బీసీ సంక్షేమ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ గా విజయం సాధించినందుకు ఆమెను తన క్యాంప్ కార్యాలయంలో సత్కరించి అభినందనలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సింగం జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.





www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# సుంకాల సంప్రదింపులు - రైతాంగం

## సంపాదకీయం...

**ఆర్థిక శాస్త్రంలో ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలు 'లోపరహితమైన' పోటీ అనే పూర్తి ఊహాజనితమైన భావనతో ప్రారంభిస్తాయి. సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు దీనికి భిన్నంగా ఉండే 'స్వేచ్ఛా పోటీ' అనే భావనను ఉపయోగిస్తారు. మార్క్స్ కూడా దీనినే వాడాడు. సమానమైన నైపుణ్యం కల పనికి సమాన వేతనం, ఏ రంగంలోనైనా సమానమైన లాభాల రేటు ఉండేదే స్వేచ్ఛా పోటీ అని వివరిస్తారు. ఇది ఆచరణలో సాధ్యం కావాలంటే కార్మికులు స్వేచ్ఛగా ఎక్కడికైనా పోగలిగిన పరిస్థితి, పెట్టుబడి కూడా ఎక్కడికైనా సంచరించగల పరిస్థితి ఉండాలి. ఈ రెండింటికీ తోడుగా 'సున్నా లాభాలు' ఉన్నప్పుడు అది 'లోపరహిత పోటీ' అవుతుంది. ఇది సాధ్యపడాలంటే ఏ రంగంలో లాభాలు వస్తున్నాయో ఆ రంగంలోకి ఎందరైనా పెట్టుబడిదారులు అదనంగా ప్రవేశించగలిగే పరిస్థితి ఉండాలి. అలా అందరూ ప్రవేశించగానే ఆ రంగంలో లాభాలు సున్నా అయిపోతాయి. అదనంగా పెట్టుబడిదారులు ప్రవేశించగలగడం అంటే పెట్టుబడి దారీ వర్గంలోకి ఎందరైనా స్వేచ్ఛగా ప్రవేశించగల వీలు ఉండాలి. అంటే కార్మికులు కూడా పెట్టుబడిదారులుగా మారిపోయి లాభాలు వచ్చే రంగంలోకి ప్రవేశించగలగాలి.**




'లోపరహిత పోటీ' ఉండాలంటే 'లోపరహితమైన సామాజిక చలనం (ఒక వర్గం నుండి మరొక వర్గంలోకి– ఉదాహరణకు కార్మికవర్గం నుండి పెట్టుబడిదారీ వర్గంలోకి) ఉండాలి. మరోలా చెప్పాలంటే వర్గాలే లేని సమాజం అయివుండాలి. ప్రస్తుత స్థితిలో అది ఊహాజనితమైన స్థితే ఔతుంది. ఈ లోపరహిత పోటీకి కొన్ని ప్రశస్తమైన లక్షణాలు ఉన్నాయి. అందుచేత అటువంటి లోపరహిత పోటీ అనేదే గనుక నెలకొంటే ఆ పోటీ ఫలితంగా నిర్ణయించబడిన ధరల స్థాయి నుండి దారి తప్పడం ఎంతమాత్రమూ మంచిది కాదు. అయితే కొత్త అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను రూపొందించేటప్పుడు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.వో) ప్రపంచంలో లోపరహిత పోటీ నెలకొని ఉంది అన్న ఊహాజనితమైన నిర్ధారణతో ప్రారంభించింది. అప్పటికి ఉన్న ధరల నుండి దారి మళ్ళడాన్ని ఎంతమాత్రమూ అనుమతించకూడదని ఆదేశించింది. ఏ దేశంలోనైనా సరుకులను ఉత్పత్తి చేసే వారికి గనుక మద్దతు ధరలను గ్యారంటీ చేస్తే అది లోపరహిత పోటీ ఉన్న వాణిజ్యాన్ని దారి మళ్ళిస్తుంది కనుక అటువంటి మద్దతును ఏ దేశమూ అందించకూడదని ఆదేశించింది. అదే సమయంలో అదే ఉత్పత్తిదారులకు నగదు బదిలీ వంటి రూపాలలో మద్దతును అందిస్తే అది లోపరహిత పోటీని ఏ విధంగానూ ప్రభావితం చేయదని చెప్తూ అటువంటి నగదు బదిలీలను మాత్రం అనుమతించింది.

ఈ విధమైన నిబంధన పూర్తిగా అర్ధరహితం. ఈ నాటి వాస్తవిక ప్రపంచంలో గుత్త పెట్టుబడిదారుల లాభాలను నియంత్రించాలంటే వారు ఆర్జించే లాభాల రేటు మీద పరిమితులను విధించి అమలు చేయాలి. ఆ విధంగా గుత్త పెట్టుబడిదారుల లాభాల మీద నియంత్రణ అమలు చేయడం డబ్ల్యు.టి.వో దృష్టిలో సరుకుల ధరలను, వాణిజ్యాన్ని దెబ్బ తీసే వ్యవహారంగా పరిగణించబడుతోంది. ఆ పేరుతో గుత్త పెట్టుబడిదారుల మీద ఎటువంటి నియంత్రణలనూ అది అనుమతించదు. ప్రస్తుతం ప్రపంచంలో 'లోపరహిత పోటీ' నెలకొని వుందన్న అర్ధం లేని ప్రాతిపదిక మీద డబ్ల్యు.టి.వో వ్యవహరిస్తోంది. ఈ పేరుతో అనేక మూడవ ప్రపంచ దేశాల మీద తన నిబంధనలను రుద్దుతోంది. ఆ దేశాలకు వాస్తవం ఏమిటో తెలిసినా, వాటిని బెదిరించడంతో అవి ప్రశ్నించలేని స్థితిలో తలొగ్గుతున్నాయి. ఈ నిబంధనల పర్యవసానంగా చిన్నరైతుల వ్యవసాయం ప్రమాదంలో పడుతోంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాలు తమ రైతులకు చాలా భారీ మొత్తంలో సబ్సిడీలు అందిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ సబ్సిడీలు రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను కల్పించే రూపంలో కాకుండా నేరుగా నగదును బదిలీ చేసే పద్ధతిలో రైతులకు అందుతున్నాయి. యూరోపియన్ యూనియన్ దేశాలలో, అమెరికాలో రైతులకు అందించే నగదు వాళ్ళు పండించే పంట ధరలో దాదాపు సగం మేరకు ఉంటుంది. జపాన్ లోనైతే దాదాపు రైతు ఉత్పత్తి చేసే పంట మొత్తం విలువ ఎంతో అంత నగదు బదిలీ వారికి చేస్తున్నారు. ఇంతింత భారీ సబ్సిడీలు ఇవ్వడాన్ని డబ్ల్యు.టి.వో తప్పు పట్టదు. ఆ విధమైన నగదు బదిలీలు వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయంపై ఎటువంటి ప్రభావాన్నీ చూపబోవు అన్నది దాని వాదన. కాని ఇండియా వంటి దేశాల్లో ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను ఇస్తుంది. అంటే రైతుల పంటల ధరలు ఒకానొక స్థాయికన్నా దిగువకు పడిపోకుండా తానే ఆ పంటలను ప్రకటించిన ధరకు కొనుగోలు చేస్తుంది. లేదా తాను ప్రకటించిన ధరకే కొనుగోలు చేయాలని ఆదేశిస్తుంది. ఇటువంటి మద్దతు విధానాన్ని డబ్ల్యు.టి.వో అభ్యంతర పెడుతుంది. ఇది ప్రభుత్వం ధరల నిర్ణయంలో అనవసరంగా జోక్యం చేసుకోవడమేనంటుంది. కావాలంటే భారతదేశంలో కూడా అమెరికాలో మాదిరిగా రైతులకు నేరుగా నగదు బదిలీ చేసుకోవచ్చును తప్ప మార్కెట్ ధర ఎంత ఉండాలో నిర్ణయించడంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదు అంటుంది. సిద్ధాంతంగా చూస్తే డబ్ల్యు.టి.వో వాదనలో తప్పు లేదు. కాని ఆచరణలో చూస్తే అమెరికాలో కొన్ని వేలమంది మాత్రమే రైతులు ఉన్నారు. కాని భారతదేశంలో కోట్లాదిమంది రైతులు ఉన్నారు, ప్రతీ రైతు ఇంటికీ నేరుగా నగదు ను అందించడం ఆచరణలో సాధ్యమయ్యేది కాదు. కనీస గిట్టుబాటు ధర అమలయ్యేలా చూడడమే ఆచరణలో సాధ్యపడుతుంది. ఇటువంటి మద్దతు ధర విధానాన్ని వ్యతిరేకించడం అంటే సారాంశంలో ఇండియా వంటి దేశాలలో రైతాంగానికి ప్రభుత్వ మద్దతు ఏ రూపానా లేకుండా చేయడమే. వాణిజ్య పంటలను పండించే రైతుల విషయంలో ఇప్పటికే జరిగింది ఇదే. గతంలో కాఫీ, రబ్బరు, కొబ్బరి తదితర పంటలను పండించే రైతుల ప్రయోజనాల రక్షణ కోసం కాఫీ బోర్డు, కాయిర్ బోర్డు, టీ బోర్డు, రబ్బరు బోర్డు వగైరా సంస్థలను ప్రభుత్వం ఏర్పరచింది. ఇది నయా ఉదారవాద విధానాలు ప్రవేశించక మునుపు పరిస్థితి. ఆ కాలంలో ఈ వాణిజ్య పంటల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో పతనమైతే ఈ బోర్డులు రంగంలోకి దిగి ఆ సరుకులను ప్రకటించిన ధరలకు కొనుగోలు చేసేవి. వాటిపై సుంకాల రేట్లను కూడా అందుకు అనుగుణంగా సవరించేవి. కాని నయా ఉదారవాద విధానాలు వచ్చాక ఆ బోర్డులన్నీ రద్దయ్యాయి. వాణిజ్య పంటలకు ఇప్పుడు ఏ విధంగానూ ప్రభుత్వం రక్షణ కల్పించడం లేదు. రక్షణ కరువైనందువల్ల అనేకమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

# హైడ్రా ఎంట్రీతో వెలుగులోకి అక్రమార్కుల లీలలు

### అక్రమంగా వెలసిన సంధ్య కన్వెన్షన్ నిర్మాణాలు నేలమట్టం...

### – భారీ పోలీస్ బందొబస్తు మధ్య కూల్చివేతలు.

– శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

. గచ్చిబౌలి లోని సంధ్యా కన్వెషన్ నిర్మాణం మొదటి నుండి కూడా వివాదాస్పదసమే. గచ్చిబౌలి లో సర్వే నెంబర్ 124, 127 లో ఫర్టలైజర్ కార్పొరేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పేరుతో సుమారు 20 ఎకరాల్లో ఫర్తిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పేరుతో ఏర్పాటు చేసుకుని అందులో 162 మంది ప్లాట్ లు కొనుగోలు చేశారు. సంధ్యా కన్వేషన్ అక్రమంగా వీరి ప్లాట్ లను కబ్జా చేసి రోడ్లు వేసి, భారీ నిర్మాణాలు చేపట్టి వుడ్ కోర్టులు, మినీ హాల్,, భారీ షెడ్ లు నిర్మించారు. మూడు అంతస్థుల నిర్మాణాలు చేపట్టారు. సోసైటీ స్థల%శీ%తో పాటు పక్కనున్న స్థలం కూడా ఖాబ్జా చేశాడని గత టీఆరెస్ ప్రభుత్వం లోనే ఒకసారి కూల్చివేశారు. కానీ ఎవరికీ ఎం ప్రలోభాలు పెట్టాడో తెలియదు కానీ, అంతకన్నా ఎక్కువ ముందే కబ్జా చేసాడు.వీటి ఫై గతంలో సొసైటీ వారు హైడ్రా కు పిర్యాదు చేయగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి మంగళ వారం



ఉదయం నుండి పెద్ద పెద్ద మూడు హిటాచ్ లతో కూల్చి వేతలు చేపట్టారు. ఉదయమే స్పాటు కు చేరుకున్న అధికారులు భారీ పోలీస్ బందో బస్తు మధ్య అక్రమ నిర్మాణాలను నెలమట్టం చేశారు.



### గతంలోనూ అనేక పిర్యాదులు....

సంధ్య కన్వెషన్ అక్రమాలపై గత బిఆర్ ఎస్ హయాంలో నే అనేక పిర్యాదులు రాగా జీ హెచ్ ఎం సి అధికారులు అప్పుడు కూల్చివేశారు. అప్పుడున్న అధికారులను, పాలకుల అండతో మళ్ళీ నిర్మాణాలు చేపట్టారు. తాజాగా హైడ్రా అధికారుల కు పిర్యాదు చేయగా అక్రమంగా వెలిసిన నిర్మాణాలను మొత్తం నేలమట్టం చేశారు

# ఎర్రజెండా ముద్దు బిడ్డలకు విప్లవ జోహార్లు

### ఘనంగా కామ్రేడ్ మాలి పురుషోత్తంరెడ్డి, జనార్దన్ రెడ్డి వర్ధంతి సిపిఎం పూర్వ వైభవానికి కృషి చేయాలి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి





**అక్షిత న్యూస్, వేములపల్లి:**

కడవరకు కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ బలోపేతానికి కృషి చేసి ప్రజల హృదయాల్లో చెదరని ముద్ర వేసుకున్న ఎర్రజెండా ముద్దుబిడ్డలు కామ్రేడ్ మాలి పురుషోత్తంరెడ్డి, మాలి జనార్దన్ రెడ్డి, సోదరులు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు మాజీ వేములపల్లి మాజీ జెడ్పిటిసి అమరజీవి కామ్రేడ్ మాలి పురుషోత్తంరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు మాలి జనార్దనరెడ్డి ల వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, పాల్గొని మాట్లాడారు. తోపుచర్ల ఫిర్కాలో ప్రజా ఉద్యమాలు నిర్వహించి భూస్వాములు పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు చేసి కమ్యూనిస్టు పార్టీని ఎదురులేని శక్తిగా తీర్చిదిద్దిన ఘనత కామ్రేడ్ స్వర్గీయ మాలి పురుషోత్తం రెడ్డి, జనార్దన్ రెడ్డి లకుమాత్రమే దక్కుతుందన్నారు. నేటి తరం నాయకులు కామ్రేడ్ మాలి పురుషోత్తం రెడ్డి జనార్దన్ రెడ్డి, సోదరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ మాలి పురుషోత్తంరెడ్డి, జనార్దన్ రెడ్డి అడుగుజాడల్లో నడిచి ప్రజాపోరాటాలు చేపట్టి సిపిఎం పార్టీ పూర్వ వైభవానికి కృషిచేసి అమరుల ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, రవినాయక్, రెమడాల పరుశురాములు, చౌగాని సీతారాములు, మల్లు గౌతంరెడ్డి, వేములపల్లి తాజా మాజీ వైఎస్ ఎంపిపి,ఐద్వా జిల్లాసహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, ప్రణీత్ రెడ్డి, క్రాంతి రనదివే,వడ్డగాని సైదులుగౌడ్, బొమ్మగాని ఎల్లయ్య,సిపిఎం గ్రామశాఖ కార్యదర్శులు రెమడాల బిక్షం, ఎలాగబోయిన లింగయ్య,తోపాటు సిపిఎం మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# సన్ రైజర్స్ కథ కంచికి..

## టైటిల్ గెలవాలనే కలపై వరుణుడు నీళ్లు

**అక్షిత ప్రతినిధి :**

సన్‌రైజర్స్ హైదరాబాద్ పాలిట వర్షం విలన్‌గా మారిందిబీ టైటిల్ గెలవాలనే కలపై వరుణుడు నీళ్లు చల్లేశాడు. సోమవారం వర్షం కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు అయింది. ఈ మ్యాచ్‌లో, హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. బ్యాటింగుకు దిగిన ఢిల్లీ జట్టు కేవలం 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఢిల్లీ ఇన్నింగ్స్ పూర్తయిన వెంటనే మ్యాచ్ సమయంలో వర్షం పడటంతో హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ కు దిగలేకపోయింది. దీని తరువాత, మైదానం చాలా చిత్తడిగా ఉండటంతో, అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేయాలని నిర్ణయించుకున్నారు, ఇరు జట్లకు చెరొక పాయింట్ ఇచ్చారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటివరకు ఐపీఎల్‌లో మొత్తం 11 మ్యాచ్‌లు ఆడింది, వాటిలో ఆ జట్టు కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. ప్రస్తుతం, 7 పాయింట్లతో నిలిచింది. అయితే ప్రస్తుత సీజన్‌లో సన్ రైజర్స్ ఆడాల్సిన మ్యాచులు కేవలం మూడు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు అన్నింటిలో గెలిచినా, సన్ రైజర్స్ కేవలం 13 పాయింట్లకు మాత్రమే చేరుకుంటుంది. అదే సమయంలో, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో 14 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లను కలిగి ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో, సన్ రైజర్స్పాయింట్ల పట్టికలో టాప్-4కి చేరుకోలేదు. దీని కారణంగా, సన్ రైజర్స్ ప్లేఆఫ్ రేసు నుండి అధికారికంగా నిష్క్రమించినట్లే. అలాగే టైటిల్ గెలవాలనే వారి కల



చెదిరిపోయింది. వర్షం పడకపోతే, సన్ రైజర్స్ మ్యాచ్ గెలిచి ఉంటే, ప్లేఆఫ్‌లపై వారి ఆశలు చెక్కుచెదరకుండా ఉండేవి, కానీ అది జరగలేదు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రారంభంలోనే వికెట్లు పడ్డాయి. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు చాలా తక్కువ స్కోరుకే ఆలౌట్ అవుతుందని అందరూ భావించారు. ఆ తర్వాత అశుతోష్ శర్మ, ట్రిస్టన్ స్టబ్స్ 82 పరుగుల ఇన్నింగ్స్ ఆడి జట్టు స్కోరును 100 పరుగుల మార్కును దాటించారు. నిర్ణీత 20 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 133 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో పాట్ కమ్మిన్స్ నాలుగు ఓవర్లలో 19 పరుగులిచ్చి మూడు ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. జయదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్షల్ పటేల్ చెరో వికెట్ తీశారు. సన్ రైజర్స్ బౌలర్ల విజృంభణ కారణంగా ఢిల్లీ జట్టు పెద్దగా స్కోరు చేయలేకపోయింది.



## సిరాజ్?కు రోహిత్ గిఫ్ట్..

2025 ఐపీఎల్?లో ముంబయి ఇండియన్స్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. సొంతగడ్డ వాంఖడేలో మంగళవారం గుజరాత్ టైటాన్స్?తో ఢీ కొట్టనుంది. ఆ నేపథ్యంలో ఇరుజట్ల ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్స్?లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఈ కీలక పోరుకు ముందు ముంబయి స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ, గుజరాత్ పేసర్ మహ్మద్ సిరాజ్?కు ఓ సర్?ప్రైజ్ ఇచ్చాడు. బౌలర్ సిరాజ్?కు రోహిత్ శర్మ డైమండ్ రింగ్ అందించాడు. గతేడాది భారత్ టీ20 వరల్డ్?కప్ ఛాంపియన్?గా నిలిచిన జట్టులో సిరాజ్ కూడా సభ్యుడు. అయితే వరల్డ్?కప్ టైటిల్ సాధించిన సందర్భంగా ఆటగాళ్లకు బీసీసీఐ వజ్రపు ఉంగరాలు బహుకరించింది. ఈ ఉంగరాలను నమన్ అవార్డ్స్ ఈవెంట్?లో అందరికీ అందించింది. కానీ ఆ ఈవెంట్?కు సిరాజ్ హాజరు కాలేదు. దీంతో అది వాయిదా పడుతూ వచ్చింది.తాజాగా ముంబయి- గుజరాత్ మ్యాచ్?కు ముందు సిరాజ్?కు రోహిత్ శర్మ టీమ్ఇండియా కెప్టెన్ హోదాలో ఆ ఉంగరాన్ని అందించాడు. ఈ వీడియోను బీసీసీఐ అఫీషియల్? అకౌంట్?లో షేర్ చేసింది. 'టీ20 వరల్డ్?కప్?లో సిరాజ్ అందించిన సేవలకుగాను కెప్టెన్ రోహిత్ నుంచి స్పెషల్ రింగ్ అందుకున్నాడు' అని రాసుకొచ్చింది. 18 క్యారెట్ల బంగారంతో డిజైన్ చేసిన ఈ ఉంగరంలో ప్లేయర్ పేరు, జెర్సీ నెంబర్ ఉంటాయి. ?కాగా, బర్బడోస్ వేదికగా 2024 జూన్ 30న జరిగిన ఫైనల్?లో సౌతాఫ్రికాపై టీమ్ఇండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 17ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ పొట్టి కప్ ఛాంపియన్?గా నిలిచింది. ఈ విజయానికి గుర్తుగా బీసీసీఐ జట్టులోని ఆటగాళ్లందరికీ ఈ ప్రత్యేకమైన ఉంగారాలు అందించింది.ప్రాక్టీస్ సెషన్?లో ఇరుజట్ల ఆటగాళ్లు సరదాగా చిల్ అవుతున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆయా ఫ్రాంచైజీలు సోషల్ మీడియాలో షేర్ చేశాయి. కాగా, ఈ మ్యాచ్?కు వర్షం ముప్పు పొంచి ఉందని తెలుస్తోంది. తాజాగా సన్?రైజర్స్- దిల్లీ మ్యాచ్?కు కూడా వర్షం కారణంగా రద్దైంది.

# ఇక రుణాలు చౌకే.. భారీగా తగ్గనున్న వడ్డీరేట్లు

## ఈ ఆర్థిక సంవత్సరం 150 బేసిస్ పాయింట్లు దిగిరావచ్చు రాబోయే ఆర్బీఐ ద్రవ్య సమీక్షల్లో రెపో కోతలు ఎస్బీఐ రిసెర్చ్ తాజా నివేదిక

**న్యూఢిల్లీ,**

రుణగ్రహీతలకు శుభవార్త. గృహ, వాహన, వ్యక్తిగత తదితర లోన్లపై వడ్డీరేట్లు తగ్గబోతున్నాయన్న సంకేతాలను ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తమ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 125 నుంచి 150 బేసిస్ పాయింట్లదాకా తగ్గించే వీలుందని సోమవారం ఎస్బీఐ రిసెర్చ్ ఓ నివేదికను విడుదల చేసింది. ఇదే జరిగితే ఆ మేరకు ఆయా బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు కూడా కస్టమర్లకు తక్కువ వడ్డీకే అప్పులివ్వనున్నాయి. అలాగే ఇప్పటికే తీసుకున్న రుణాలపైనా వడ్డీరేట్లు తగ్గి, ఈఎంఐ భారం దిగొచ్చే వీలున్నది.

### దిగొస్తున్న ద్రవ్యోల్బణం

హోల్‌సేల్, రిటైల్ ద్రవ్యోల్బణం శాంతిస్తుండటంతో ఇన్నాళ్లూ కఠిన ద్రవ్య వైఖరిని అనుసరించిన ఆర్బీఐ.. ఇప్పుడు వడ్డీరేట్లను తగ్గిస్తూపోతున్నది. గత రెండు ద్రవ్యసమీక్షల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున 50 బేసిస్ పాయింట్లు తగ్గిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో రాబోయే ద్రవ్యసమీక్షల్లోనూ మరిన్ని కోతలుంటాయంటున్న ఎస్బీఐ.. 'జంబో' రేట్ కటింగ్స్‌కూ చాన్స్ ఉందని, ఒకేసారి 50 బేసిస్ పాయింట్లు తగ్గవచ్చని కూడా చెప్తుండటం గమనార్హం. ఆహారోత్పత్తుల ధరలు శాంతించడంతో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం మార్చి నెలలో 67 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.34 శాతానికే పరిమితమైంది. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నామినల్ జీడీపీ వృద్ధిరేటు 9-9.5 శాతంగా ఉంటుందన్న అంచనాలు సైతం వడ్డీరేట్ల కోతలకు ఉత్సాహాన్నిస్తున్నదని 'ఇన్‌ఫ్లేషన్ అండ్ రేట్ కట్ ట్రాజెక్టరీ' పేరిట ఎస్బీఐ ఆర్థిక పరిశోధన విభాగం నుంచి వచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు.

### రూపీ 85-87 శ్రేణిలో..

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ ఏడాది 85-87 శ్రేణిలో ఉండవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూపీ తీవ్ర ఒడిదొడుకులనే ఎదుర్కొన్నది. అయితే ఇటీవలికాలంలో భారీగా పుంజుకున్నది. దీంతో 85 స్థాయికి దిగువనే మారకపు విలువ ఉన్నది. అయితే తాజా అంచనా దృష్ట్యా రాబోయే రోజుల్లో రూపాయికి మళ్లీ కష్టాలు తప్పవనిపిస్తున్నది.

### బీవోబీ వడ్డీరేట్ల తగ్గింపు

బీవోబీ కీలక నిర్ణయం తీసుకున్నది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటును అరశాతం వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. రూ.3 కోట్ల లోపు ఎంపిక చేసిన కాలపరిమితులపై మాత్రం ఈ తగ్గింపు రేట్లు వర్తించనున్నాయని పేర్కొంది. ఈ నూతన రేట్లు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయని తెలిపింది. దీంతో ఏడు రోజుల నుంచి 10 ఏండ్లలోపు కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలపై వడ్డీరేటు 4 శాతం నుంచి 7.10 శాతం మధ్యలోకి దిగొచ్చాయి. అలాగే సీనియర్ సిటిజన్లకు 4.50 శాతం నుంచి 7.60 శాతం లోపు వడ్డీరేట్లను చెల్లిస్తున్నది బ్యాంక్.






www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## మారుతికి గట్టి షాక్

### 40 శాతం దిగువకు పడిపోయిన మార్కెట్ వాటా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీకి గట్టి షాక్ తగిలింది. దేశీయ ప్యాసింజర్ కార్ల మార్కెట్లో అగ్రస్థాయిలో దూసుకుపోయిన కంపెనీకి బ్రేక్‌లు పడ్డాయి. సంస్థకు మహీంద్రా అండ్ మహీంద్రా, హ్యుందాయ్ మోటర్‌ల నుంచి పోటీ తీవ్రతరమవుతుండటంతో కంపెనీ మార్కెట్ వాటా ఏటేటా పడిపోతున్నది. ఇదే క్రమంలో గత నెలలో 40 శాతం దిగువకు పడిపోయిందని దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(ఫాడా) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. రెండో స్థానానికి మహీంద్రా ఎగబాకింది. ఈ స్థానంలో ఉన్న హ్యుందాయ్ 12.47 శాతం మార్కెట్ వాటాతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నది. అలాగే టాటా మోటర్స్ 12.59 శాతం మార్కెట్‌తో మూడో స్థానంలో కొనసాగుతున్నది. గడిచిన నెలలో దేశీయంగా 3,49,939 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన 3,44,594 యూనిట్లతో పోలిస్తే 1.55 శాతం అధికం. వీటిలో మారుతి సుజుకీ 1,38,021 యూనిట్ల పీవీలను విక్రయించింది. ఏప్రిల్ నెలలో మహీంద్రా అండ్ మహీంద్రా 48,405 యూనిట్ల వాహనాలను విక్రయించింది. కంపెనీకి చెందిన ఎస్‌యూవీలకు మార్కెట్లో డిమాండ్ అధికంగా ఉండటంతో 13.83 శాతం వాటాను దక్కించుకున్నది. అలాగే హ్యుందాయ్ మోటర్ 43,642 యూనిట్ల వాహనాలను విక్రయించి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నది.

# ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు




**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ చెరువు సమీపంలో ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు చేర్యాల పోలీసులు, నిందితుల వివరాలు - కమల్ల శ్రీనివాస్ చేర్యాల పట్టణం, కూరపాటి శివప్రసాద్ గ్రామం రామవరం, నర్ర చంద్రబాబు నివాసం చేర్యాల, ఎల్ల నవీన్ కుమార్ నివాసం చేర్యాల వాస్తవ్యులు గా గుర్తించారు. ఈ సందర్భంగా మంగళవారం చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ చేర్యాల పట్టణం చెరువు సమీపంలో పై నిందితులు కలసి ఐపీఎల్ బెట్టింగ్ ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి పై నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరికొంతమంది పారిపోయినారు, అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 76,400 రూపాయలు, నాలుగు మొబైల్ ఫోన్లో, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పైన తెలిపిన నలుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు పరిశోధన కొనసాగుతుందని మరికొంతమంది నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రొఫెషనల్ ఎస్ఐ సమత, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా...!

**బచ్చన్నపేట మండల అభివృద్ధికి కృషి చేస్తాను...!!**

**ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాను... బచ్చన్న పేట మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాను... సమస్యల పరిష్కారంకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని... జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఘట్కేసర్ లో బచ్చన్న పేట మండల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ ఎస్ రజ తోత్సవ సభ విజయవంతానికి కృషి చేసిన మండల నాయకులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అందేలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు.

**నడిగూడెం,అక్షిత న్యూస్ :**




తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని,అలా ఎవరైనా ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై జి అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. వాహనాలు నడిపే పెద్దవారు కూడా నిబంధన మేరకు విధిగా వెహికల్ పత్రాలు తప్పని సరిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యల విషయంలో ఉపేక్షించేదిలేదని తెలిపారు.అకాల వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులెవ్వరు వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని సూచించారు. వేసవికాలంలో ఎక్కువగా దొంగలు గ్రామాల్లో సంచరిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని, గుర్తుతెలియని వ్యక్తులు తారాసపడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రైతులు బావుల వద్ద మోటర్లు విద్యుత్ వైర్లు, పైపులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈత కోసం బావులు, చెరువులు, కాలువల వద్దకు పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# జనగామ నియోజకవర్గ ప్రజలకు నీలిమ హాస్పిటల్: ఆపద్బాంధవుడు

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గ ప్రజల ఆపద బాంధవుడు... ఆరోగ్య బాంధవుడు... పేద ప్రజల ఆశాజ్యోతి... గొప్ప మనసున్న మారాజు... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని జనగామ జిల్లా రైతుబంధు మాజీ చైర్మన్ ఇర్రి రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, మండల బిఆర్ఎస్ నాయకులు బోడిగం చంద్రారెడ్డి, బి కృష్ణంరాజు, చల్ల శ్రీనివాసరెడ్డి, జితేందర్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, గంధ మల్ల నరేందర్, వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ లోని నారాయణ కాలేజీ పక్కన అన్నోజిగూడ వద్ద ఉన్న నీలిమ ఆసుపత్రిని సందర్శించి... అందులో చికిత్స పొందుతున్న బచ్చన్నపేట మండల... జనగామ నియోజకవర్గం ప్రజలను పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మండల ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు లక్షల వైద్యమును ఉచితంగా అందిస్తున్నందుకు నీలిమ మేడంకు... ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి... బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సర్కారు బడులు- సరస్వతి నిలయాలు

## కాంప్లెక్స్ హెచ్.ఎం.బండా నాగమణి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**




ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో భాగంగా చేర్యాల మున్సిపాలిటీలో పుట్టగొడుగుల్లా వెలసిన ప్రైవేటు పాఠశాలల పోటీని సైతం తట్టుకొని, చేర్యాల పెద్దమ్మ గడ్డ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు శాతం 100% ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ పరిణామమని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండా నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "సర్కారు బడి అంటేనే సమస్యల బడి"- అనే నానుడిని తిరగరాస్తూ, అత్యధిక విద్యార్హతలు, అనుభవం కలిగిన విషయ నిపుణత కలిగిన ఉపాధ్యాయులే కాకుండా,కనీసం కంప్యూటర్ కూడా లేని కాంప్లెక్స్ పాఠశాల నేడు సర్వహంగులతో కంప్యూటర్లో పాటు అధునాతనమైన లైబ్రరీ ఏర్పాటు మినరల్ వాటర్ సౌకర్యం, ఐఎఫ్ బి పానెల్ లో డిజిటలైజేషన్ విద్యా బోధన.అధునాతన డైనింగ్ హాల్లో కోడిగుడ్లు, రాగిజావలతో కూడిన పోషకాహారం, ఫ్రీ స్కూల్ యూనిఫామ్స్,పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత రవాణా సౌకర్యం పొందుతున్న విద్యార్థులు చదువుతోపాటు, ఆటపాటలలో మండల, జిల్లా, జాతీయస్థాయికి వెళ్లిన విద్యార్థులు ఉండటం గర్వించదగ్గ విషయంగా చెప్పుకోవచ్చు అని, సర్కారు బడులు అంటే సరస్వతి నిలయాలు అని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో ఒమేగా హాస్పిటల్ యాజమాన్యంతో పాటు,పూర్వ విద్యార్థులు, స్థానిక విద్యాభిమానులు వితరణలో ఉదార స్వభావాన్ని చూపడం గూడా విద్యార్థుల, పాఠశాల యొక్క అదృష్టంగా భావించవచ్చు అని, ఎస్ ఎస్ సి ఫలితాలలో 100% ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ మంజుల ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ, పాఠశాల తరఫున విద్యార్థులకు ప్రథమ స్థానం సాధించిన కె. నవ్య (496), ద్వితీయ స్థానం ఎం. రామ్ చరణ్ (481) లను పుష్పగుచ్ఛం అందించి శాలువా తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.నాగమణితో పాటు ఉపాధ్యాయులు శ్రీకాంత్, రాధిక, శ్రీనివాస్, కనకా రెడ్డి, సిఆర్పి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులందరూ వినియోగించుకోవాలి

## తెలంగాణ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

## ప్రపంచంలో ఎక్కడ లేని పథకం కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం.

## సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట డివిజన్ లోని నాలుగు మండలాలలోని 306 మంది లబ్ధిదారులకు 3,06 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సూర్యాపేట రెవెన్యూ డివిజన్లోని సూర్యాపేట 143 మందికి ,పెన్పహాడ్ 55, చివ్వెంల 66 ,ఆత్మకూర్ (ఎస్) 42, ఒక్కొక్కరికి1,00,116 రూ? నిరుపేద యువతుల వివాహం కోసం అందజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు వచ్చిన ఆడపడుచులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లలు న్యూట్రిషన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, జీవనంలో ఆహారం భాగం కావాలని, ఆహారంలో అన్ని పోషకాలు లేకపోవడం వల్ల వివిధ వ్యాధులు దానిలో ముఖ్యంగా ఎనీమియా సమస్య వస్తుందని తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉంటే భావితరాలు కూడా ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణీలు ఏఎంసి రిజిస్ట్రేషన్ చేయాలని, వారికి అంగన్వాడీల ద్వారా పోషక ఆహారాలు అందాలని, ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు టీకాలు టైం ప్రకారం వెఘించాలని కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే డెలివరీలు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం తెలంగాణ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలలో వివాహాలు చేయుటకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని ప్రభుత్వం1,00, 116 రూపాయలు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద అందజేస్తుందని ఈరోజు సూర్యాపేట డివిజన్లో 306 మందికిచెక్కులుఅందజేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్, ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు మహిళలకు ఎంతగానోఉపయోగపడుతున్నాయని, త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయనున్నట్లు టూరిజం చైర్మన్ పేర్కొన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 3500 మందికి ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సూర్యాపేట శాసనసభ్యులు గుంటకడ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ పేద ఆడపిల్ల పెళ్లికి ఒక లక్ష 116 రూపాయలు అందించడం ప్రపంచంలోనే ఏ రాష్ట్రంలో లేదని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తున్నారని తెలిపారు .గతంలో ఈ పథకం ద్వారా 50 వేల రూపాయలు అందించే వారిని ఆలోచించి దీనిని1,00,116రూపాయలుగా పెంచి ఇవ్వడం జరుగుతుందని, ఈ పథకం అన్ని వర్గాల పేద ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి విషయంలో ఆలోచించి పేద ప్రజలకు పలు పథకాలు ప్రవేశపెట్టి తమ వంతు సహాయం అందిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్ ,సూర్యాపేట తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పెన్పాడు తహసిల్దార్ లాలు, ఆత్మకూరు తాసిల్దార్ హరి కిషోర్ శర్మ, చివ్వంల తాసిల్దార్ కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులుసిబ్బంది, పాల్గొన్నారు

# - పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత

## చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:-**

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఇటీవల ఆకాలంగా మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు రమేష్ గారి కుటుంబ సభ్యులకు




అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. క్తుంభాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు , సెప్షల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్ ఎస్ ఐ సాయిరాం, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మౌనిక, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

## తహసీల్దార్ సంతోష్ కిరణ్

**మిర్యాలగూడ మే 6 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ ఉండకుండ విధులు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ సంతోష్ కిరణ్ అన్నారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ కార్యాలయంలో మధ్యదళారుల అవకాశం లేకుండా ప్రజలు నేరుగా వచ్చి పనులు, ధృవీకరణ పత్రాలు పొందవచ్చుని, ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వబోమని ఆయన తెలిపారు. కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సరిపోను ఉన్నారని వెంట వెంటనే పనులు పూర్తి చేస్తారని ఆయన అన్నారు. భూ సమస్యలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, టీ. రామకృష్ణ ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఆరోగ్యం క్షీణించి ఉపేంద్ర ఆసుపత్రిలో చేరారా..

ఇటీవల సోషల్ మీడియాలో సెలబ్రిటీలకి సంబంధించిన వదంతులు ఎక్కువగా వ్యాపిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా ప్రముఖ కన్నడ నటుడు ఉపేంద్ర ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రిలో చేరినట్టు జోరుగా వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో అభిమానులు ఆందోళన చెందారు. ఉపేంద్ర ఆరోగ్యం క్షీణించడంతో బెంగళూరులోని స్పర్శ్ ఆసుపత్రిలో చేర్పించి అక్కడ చికిత్స అందించారని కొందరు చెప్పగా, మరికొందరు ఉపేంద్ర ఇంకా కోలుకోకపోవడంతో, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి పరుగులు తీస్తున్నారని వార్తలు వచ్చాయి. 'యూఐ' సినిమా చిత్రీకరణ సమయంలో ఆయనకు అనారోగ్య సమస్యలు తలెత్తాయని, అవి ఇప్పుడు తీవ్రమయ్యాయని అనేక కథనాలు నెట్టింట హల్‌చల్ చేశాయి. అయితే ఈ వార్తలు సోషల్ మీడియాలో వేగంగా వ్యాప్తి చెందడంతో ఉపేంద్ర స్వయంగా స్పందించారు. తన ఎక్స్ ఖాతాలో స్పష్టతనిచ్చిన ఉపేంద్ర, 'అందరికీ నమస్కారం.. నేను ఆరోగ్యంగా ఉన్నాను.. రెగ్యులర్ చెకప్ కోసం మాత్రమే నేను ఆసుపత్రికి వెళ్ళాను అంతే తప్ప.. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు విని అభిమానులు ఏ మాత్రం ఆందోళన చెందవద్దు. మీ ప్రేమ, అభిమానానికి నా ధన్యవాదాలు అంటూ ఉపేంద్ర తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఉపేంద్ర క్లారిటీతో గాలి వార్తలకి పులిస్టాప్ పడ్డట్టు అయింది. అయితే తమ అభిమాన నటుడు ఆరోగ్యంగానే ఉన్నారని తెలిసి అభిమానులు కాస్త సంతోషంగానే ఉన్నా, ఆయన సడెన్ గా ఆసుపత్రికి ఎందుకు వెళ్లారనే దానిపై పలు ఆలోచనలు చేస్తున్నారు.





# నిర్మాతగా నా లక్ష్యమదే!

అగ్ర కథానాయిక సమంత నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై ఆమె నిర్మించిన తొలి చిత్రం 'శుభం' ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. హర్షిత్ రెడ్డి, శ్రియా, శ్రావణి, షాలినీ, చరణ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఆదివారం విశాఖపట్నంలో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ 'నూతన నటీనటులను ప్రోత్సహిస్తూ కొత్త కథల్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ బ్యానర్‌ను స్థాపించాను. వైజాగ్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఇక్కడ చేసిన ప్రతీ సినిమా హిట్ అయింది. వైజాగ్ అభిమానుల్ని చూసి నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది' అని చెప్పింది. తెలుగులో ఇప్పటివరకు ఇలాంటి హారర్ కామెడీ కథ రాలేదని, సమంత వల్లే ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చిందని దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెలిపారు. బుల్లితెరలో వచ్చే సీరియల్స్‌ని అందరూ తక్కువ చేసి మాట్లాడుతుంటారని, కానీ వాటిపై తనకు చాలా గౌరవం ఉందని, అదే పాయింట్‌ను ఈ సినిమాలో హారర్ ఫార్మెట్‌లో చూపించామని రచయిత వసంత్ మరిగంటి పేర్కొన్నారు. వినూత్న కథా చిత్రంలో భాగం కావడం ఆనందంగా ఉందని చిత్ర తారాగణం ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి సంగీతం: వివేక్‌సాగర్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: క్లింటన్ సెరెజో.

# మత్స్యకారుల పోరాటం

నవీన్ రాజ్ శంకరప్పు, పూజ సుహాసిని, స్త్రీలు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'తెరచాప'. జోయల్‌జార్జ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కైలాష్ దుర్గం నిర్మాత. సోమవారం ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు మ్యాగీ ఆవిష్కరించారు. మత్స్యకారుల నేపథ్యంలో వారి జీవన సంఘర్షణ, పోరాటాన్ని చూపిస్తూ టీజర్ ఆసక్తికరంగా సాగింది. మాస్ కథాంశంతో రూపొందించిన ఈ సినిమాలో కొంచెం తమిళ నేపథ్యం కూడా ఉంటుందని దర్శకుడు తెలిపారు. మత్స్యకారుల నేపథ్యంలో పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించామని నిర్మాత కైలాష్ దుర్గం పేర్కొన్నారు. జగదీష్ ప్రతాప్, రాజీవ్ కనకాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ప్రజల్ క్రిష్, ఎం.ఎల్.రాజా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: జోయెల్ జార్జ్.






# వందశాతం నవ్వులు గ్యారంటీ

శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సింగిల్' ఈ నెల 9 ప్రేక్షకుల ముందుకురానుంది. గీతా ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకుడు. ఆద్యంతం వినోదాత్మకంగా ముక్కోణపు ప్రేమకథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు కార్తీక్‌రాజు సినిమా విశేషాలను పంచుకున్నారు. ప్రేక్షకుల్ని రెండున్నర గంటల పాటు కడుపుబ్బా నవ్వించే చిత్రమిదని, వినోదంతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా మెప్పిస్తాయని చెప్పారు. 'కోవిడ్ సమయంలో శ్రీవిష్ణుకి ఈ కథ చెప్పాను. ఆయన వెంటనే ఓకే అన్నారు. శ్రీవిష్ణు నటించిన సినిమాలన్నీ చూశా. ఆయన బాడీలాంగ్వేజ్, కామెడీ టైమింగ్ చాలా యూనిక్‌గా ఉంటుంది. ఈ సినిమాలో ఆయన పండించే హాస్యం మరో స్థాయిలో ఉంటుంది. వెన్నెల కిషోర్ పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటూ కావాల్సినంత వినోదాన్ని పంచుతుంది' అని కార్తీక్ రాజు చెప్పారు.

# మరోసారి నాగ చైతన్య, శోభిత ప్రెగ్నెన్సీ రూమర్స్.. చీరకట్టే కారణమా?

సమంతతో విడాకుల తర్వాత నాగ చైతన్య టాలీవుడ్ హీరోయిన్ శోభితని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత చైతూకి తండేల్ రూపంలో పెద్ద హిట్ దక్కింది. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ రావడంతో మంచి సక్సెస్ జోష్‌లో ఉన్నారు చైతూ. పెళ్లయిన తర్వాత శోభిత వచ్చిన వేళా విశేషమంటూ అక్కినేని అభిమానులు సంబరాలు చేసుకున్నారు. అయితే కొద్ది రోజులుగా శోభిత ధూళిపాళ్ల ప్రెగ్నెంట్ అనే వార్తలు వైరల్ అవుతున్నాయి. త్వరలోనే అక్కినేని కుటుంబంలో ఓ చిన్నారి అడుగు పెట్టబోతున్నాడని తెలిసి అభిమానులు ఈ జంటకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




# ద్విపాత్రాభినయంలో చిరంజీవి?

అగ్ర నటుడు చిరంజీవికి ద్విపాత్రాభినయం కొత్తేమి కాదు. ఇప్పటికే పలు చిత్రాల్లో ఆయన డ్యూయల్ రోల్‌లో మెప్పించారు. తాజా సమాచారం ప్రకారం అనిల్ రావిపూడి దర్శకత్వంలో నటిస్తున్న తాజా చిత్రంలో చిరంజీవి మరోమారు ద్విపాత్రాభినయంలో కనిపించబోతున్నట్లు తెలిసింది. 'మెగా 157' వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమాను ఉగాది సందర్భంగా లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నెల 22 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో చిరంజీవి డ్యూయల్ రోల్‌లో కనిపిస్తారని, ఆయన పాత్ర ఆద్యంతం చక్కటి హాస్యంతో సాగుతుందని చెబుతున్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన శైలి సకుటుంబ వినోదప్రధానంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దబోతున్నారని, చిరంజీవి ఇమేజ్‌కి తగినట్లుగా హై ఇంటెన్సిటీ యాక్షన్ కూడా ఉంటుందని అంటున్నారు. షైన్‌స్క్రీన్స్, గోల్డ్‌బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



# చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు ఆసరా



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు, అనారోగ్యం, ప్రమాదాల బారినపడి పనిచేయలేక నిస్సహాయ స్థితిలో ఉన్న జర్నలిస్టులకు ఆర్థిక సహాయన్ని మే 9, 2025న మీడియా అకాడమీ ఆడిటోరియంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను అందచేస్తారని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, కే శ్రీనివాస్ రెడ్డి తెలియచేశారు.ఇటీవల మరణించిన 38 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సాయంతో పాటు ఐదు సంవత్సరాల వరకు, ప్రతి కుటుంబానికి నెలకు మూడు వేల రూపాయల పెన్షన్( రూ 3000) ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు చదివే ఇద్దరు పిల్లలకు నెలకు రూ 2000 ట్యూషన్ ఫీజు, జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మంజూరు చేసినట్లు అకాడమీ చైర్మన్ వెల్లడించారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న, ప్రమాదానికి గురై భృతిని కోల్పోయిన జర్నలిస్టులు, ఇతర వ్యాధులకు గురైన వారికి లక్ష రూపాయల చొప్పున, మొత్తం ఎనిమిది మందికి ఆర్థిక సాయం మంజూరు చేశామని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్బంగా, మీడియా. అకాడమీ వెబ్సైట్ ను, జర్నలిస్ట్ ల పునశ్చరణ తరగతుల నిర్వహణకు అకాడమీ ప్రచురించిన వివిధ అంశాలతో కూడిన చిరు పుస్తకాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరిస్తారు.

# పిడుగుపాటుకు రెండు గేదెలు మృతి



## ప్రభుత్వం ఆదుకోవాలి విజ్ఞప్తి

**ఆలేరు అక్షిత ప్రతినిధి :**

మూటకొండూర్ మండలం : చాడ గ్రామానికి చెందిన గుర్రాల కిష్టయ్య అనే రైతు తన వ్యవసాయ బావి వద్ద చెట్టు క్రింద కట్టెసిన పాడి గేదెలు రాత్రి పిడుగుపాటుకు గురై మరణించాయి. మరణించిన గేదెల విలువ సుమారు 2 లక్షల పైన ఉంటాయి అని భాదిత రైతు కన్నీరు మున్నీరు అయ్యారు.ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. రెవిన్యూ అధికారులు మరియు పశు వైద్య అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు.

# పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## బీసీ నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ మే 6 అక్షిత ప్రతినిధి :**



సచివాలయంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావును మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు మిర్యాలగూడకు చెందిన బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఫీజు బకాయిలన్ని విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా రాష్ట్రంలోనీ కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలలో కళాశాల యాజమాన్యాలు పరీక్షలను బహిష్కరించారని సకాలంలో పరీక్షలు జరగకపోతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులన్నింటినీ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

# జిఓ 306 పోరాడి సాధించుకున్న మినీ అంగన్వాడి టీచర్స్

## యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సునీత, జయలక్ష్మి

**మిర్యాలగూడ, మే 6 అక్షిత ప్రతినిధి :**

సిఐటీయు నిరంతర పోరాటాల ఫలితమే జిఓ 306 విడుదల అని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి , ఉపాధ్యక్షులు సాంబమ్మ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొందు పార్వతిలు మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర మంత్రులు, అధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించి సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేస్తూ 306 జీఓను విడుదల చేసిందన్నారు. పోరాడి విజయం సాధించిన 4 వేల మంది మినీ అంగన్వాడీ టీచర్లకు అభినందనలు, అండగా నిలబడ్డ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిఓలో 12 నెలల పెండింగ్ వేతన బకాయిలపైన రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదనీ తక్షణమే స్పష్టత ఇవ్వాలన్నారు. 12 నెలల పెండింగ్ వేతన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, పెండింగ్ వేతనాలకు సరిపడ బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు.



# సర్వం సిద్ధం

## మిస్ వరల్డ్ పోటీలకు ముస్తాబ్

### సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న నగరం

### అందాల పోటీలు తెలంగాణకు గర్వమన్న జూపల్లి

### తెలంగాణ సంప్రదాయం నచ్చిందన్న మిస్ ఇండియా నందినీ




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పోటీల్లో పాల్గొనేందుకు అందాలభామలు భాగ్యనగరానికి చేరుకుంటున్నారు. వందకు పైగా దేశాల నుంచి వచ్చే సుందరీమణులకు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో మిస్వరల్డ్ పోటీలపై హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వర్లడ్ సీఈవో జూలియా, మిస్ఇండియా వరల్డ్ నందిని గుప్తా, పటేల్ రమేశ్ రెడ్డి, జయేశ్ రంజన్, సోనూసూద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు జరగడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ పోటీల కోసం వస్తున్న ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మిస్ వరల్డ్ గ్లోబల్ యూనిట్కి వేదిక అన్న ఆయన.. మన రాష్ట్ర సంప్రదాయం, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇదో చక్కని అవకాశమన్నారు. పర్యాటకశాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆహారం, సంస్కృతి, పర్యాటకాన్ని ప్రపంచానికి చాటేందుకు ఈ పోటీలు దోహదం చేయనున్నాయన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకొనేందుకు ఇదో మంచి అవకాశం. అందరం కలిసి ఈ పోటీలను విజయవంతం చేయాలి. వీవీఐపీల కోసమే అందాల పోటీలు అనే అభిప్రాయం లేకుండా సామాన్యులు సైతం హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నాం. ఈ పోటీలను తిలకించాలనే ఆసక్తి ఉన్నవారు పర్యాటక శాఖ అధికారిక వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని జయేశ్ రంజన్ సూచించారు.ఇండియా మిస్ వరల్డ్ 2025 పోటీలకు ప్రాతినిథ్యం వహిస్తున్న మిస్ ఇండియా నందిని గుప్తా తనను హైదరాబాద్ బిర్యానీ, ఇరానీ చాయ్ కట్టి పడేశాయని తెలిపారు. తనకు తెలంగాణ ఎంతగానో నచ్చిందని, ఇక్కడ గొప్ప చరిత్ర ఉందని కొనియాడారు. కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీతో ఫాస్ట్ గా డెవలప్ అవుతున్న సిటీ– హైదరాబాద్ అని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ పోటీల కోసం వచ్చిన నందిని గుప్తా.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గురించి తెలుసుకుని సంబురపడ్డారు. ఇప్పటికే తెలంగాణలోని పలు చారిత్రక కట్టడాలు, ఆలయాలు, పర్యాటక స్థలాలను సందర్శించారు. పోచంపల్లి హ్యాండ్లూమ్స్ తనకు ఎంతో నచ్చాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. యాంగస్ట్ స్టేట్ అయినా కూడా ఇక్కడ హాస్పటాలిటీ బాగుందని కొనియాడారు. 'అందరికీ నమస్కారం.. తెలంగాణకు తప్పకుండా రండి..' అంటూ తెలుగులో మాట్లాడారు నందిని గుప్తా. తెలంగాణ గురించి మాట్లాడిన ప్రతిసారి తనకు గొప్ప అనుభూతి కలుగుతుందని మిస్ ఇండియా నందిని గుప్తా అన్నారు. ఇక్కడి సంస్కృతి, అభివృద్ధి ఎంతో గొప్పగా ఉంటాయన్నారు. హైదరాబాద్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్న ఈ అందాల భామ.. ఇక్కడి ప్రజలు ప్రేమను పంచుతున్నారన్నారు. హైదరాబాదీ బిర్యానీ నుంచి ఇరానీ చాయ్ వరకు ఆహారం అద్భుతంగా ఉటుందని చెప్పారు. పోటీ–ల్లో పాల్గొనే ప్రతి యువతి ఒక గొప్ప లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారని చెప్పారు.

# హోంశాఖ ఆదేశాలతో నేడు మాక్ డ్రిల్

## హైదరాబాద్లోని పలుప్రాంతాల్లో నిర్వహణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారత్, పాకిస్థాన్ల మధ్య ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్లోని నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ను రక్షణ శాఖ బృందాలు నిర్వహించనున్నాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, గోల్కొండ, కంచన్ బాగ్, మల్లాపూర్లోని ఎన్ఎఫ్సీలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలను భారత్ తీసుకుంది. సింధు జాలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాక్కు చుక్క నీరు వెళ్లడం లేదు. అలాగే భారత్ గగనతరంలో పాక్ విమానాలను నిషేధించింది. ఇక పాకిస్థాన్ను అష్టదిగ్బంధం చేసేందుకు భారత్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. అన్నింటిని చేస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ను ఏకాకిని చేసేందుకు భారత్ తన ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. మరోవైపు ప్రధాని మోదీ.. త్రివిధ దళాల అధిపతులతో వరుసగా సమావేశమయ్యారు. సోమవారం రక్షణ శాఖ కార్యదర్శితో సైతం ప్రధాని మోదీ సమావేశమైయ్యారు.ప్రధాని మోదీ ఇలా వరుస భేటీలతో.. పాకిస్థాన్పై భారత్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. అదీకాక.. దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణలోని హైదరాబాద్లో బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇంకోవైపు ఢిల్లీ, ముంబయి, చెన్నై తదితర నగరాలతోపాటు– 259 ప్రదేశాల్లో మెగా సెక్యూరిటీ– డ్రిల్ నిర్వహించనున్నారు.

# భారత్-బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం

## చారిత్రాత్మక ఒప్పందపై మోడీ హర్షం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్–బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరు దేశాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తోన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఫ్లాట్ఫామ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన మోడీ.. భారత్–బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదరడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్–బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ అగ్రిమెంట్ రెండు దేశాలకు లాభాదాయకం. బ్రిటన్తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మక మైలురాయి. ఇది మా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుతుంది. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టు–బడి, వృద్ధి, ఉద్యోగ సృష్టి, ఆవిష్కరణలను ఉత్ప్రేరకపరుస్తుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

# బలూచిలో భారీ పేలుడు

## ఏడుగురు పాక్ జవాన్ల మృతి

**ఇస్లామాబాద్, అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్ లోని బలూచిస్థాన్లో భారీ పేలుడు సంభవించింది. దక్షిణ బలూచిస్తాన్ ప్రావిన్స్లో పాకిస్తాన్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని దుండగులు భారీ ఐఈడీ బాంబ్ను పేల్చారు. ఈ ఘటనలో ఏడుగురు పాక్ జవాన్లు మృతి చెందగా.. మరికొందరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారని వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ఈ దాడికి ఇంకా ఏ సంస్థ బాధ్యత వహించలేదు. సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు మొదలుపెట్టారు. ఏప్రిల్ 15న బలూచిస్తాన్ ప్రావిన్స్లో పోలీసు ట్రక్కును లక్ష్యంగా చేసుకుని భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడులో పేలుడులో ముగ్గురు వ్యక్తులు మరణించగా, 19 మంది గాయపడ్డారు. ఈ ఘటన మురవకముందే మరోసారి ఆర్మీ వాహనమే లక్ష్యంగా అలాంటి తరహా దాడే జరిగింది. ఈ ఘటనపై పాక్ ఆర్మీ విచారణ మొదలుపెట్టింది. కాగా, బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ గత కొంతకాలంగా పాకిస్తాన్ నుంచి బలూచిస్తాన్ స్వాతంత్య్రం పోరాడుతోన్న విషయం తెలిసిందే. గతంలో పాకిస్తాన్ ఆర్మీ సిబ్బంది, భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని బీఎల్ఏ ఇటు–వంటి దాడులను చేసింది. చేయడం సంచలనం రేపింది.

# దివాళా తీసింది తెలంగాణ కాదు..కాంగ్రెస్

## నెలకు 20వేల కోట్ల ఆదాయం వస్తున్నా అదుపు లేదు

## సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఈటెల రాజేందర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ దివాళా తసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైరయ్యారు. దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ దివాళ తీసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తాను సిఎం అని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఈటల విమర్శించారు. నెలకు దాదాపు రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. దివాళ తీసిందని ఎలా అంటారని మండిపడ్డారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమని ఆయన అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటు–న్నారని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని విమర్శించారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు సిద్ధమవుతున్న క్రమంలో రేవంత్ రెడ్డి మాట్టాడుతూ.. తెలంగాణ దివాళా తీసిందని.. బయట ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రతినిధులను దొంగలు చూసినట్లు–చూస్తున్నారని.. తనను కోసినా ఒక్క రూపాయి కూడా ఎక్కువ రాదన్నారు. వచ్చే ఆధాయం మొత్తం ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, పించన్లకే సరిపోతుందని తేల్చి చెప్పారు. అయితే, సిఎం మాటలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. హైదరాబాద్: తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ (ఊశషశశె శి।శస) అన్నారు. స్వాతంత్య్రానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, –టె–లిఫోన్ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దన్నారు. సోమవారం ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ఈటల ఈ విధంగా స్పందించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రమని సీఎం రేవంత్ పేర్కొనడం సరికాదు. ధాన్యం దిగుబడి, జీఎస్డీపీ, వృద్ధిరేటు–, అత్యధిక బడ్జెట్స్థాయి వంటి అంశాల్లో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారు. కొత్త రాష్ట్రమే అయినా తడబాటు– లేకుండా గొప్పగా పురోగమిస్తున్నామని గతంలోనే చెప్పాను. 2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29వేల కోట్లు–. ఏటా రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల ఆదాయం పెరిగేది. 2023–24లో రూ.1.19లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చింది. పన్నేతర ఆదాయం కూడా 2014లోనే రూ.6వేల కోట్లు–.. 2023–24లో రూ.20వేల కోట్లు– ఉంది. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోందని ఈటల రాజేందర్ వివరించారు.

# పాకిస్తాన్, బంగ్లాదేశ్ వలస వాదులను వెనక్కి పంపాలి: బిజెపి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యా... వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల సీనియర్ నాయకులు చంద్రమౌళి, బెజడి సిద్దులు, శీలం కోటి రాజు, శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల గణేష్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్ద రాజు, నవీన్, భాస్కర్, రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం, 7 మే 2025 పేజీలు : 8


# ప్రతి గింజను కొంటాం

## 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కలెక్టర్ ఇలా త్రిపాఠి

వార్త 2లో





## సీఎస్ రామకృష్ణరావుకి మంత్రి సురేఖ అభినందనలు

వార్త 8లో



## ఘనంగా కొలన్ హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

వార్త 8లో

## మంత్రి కొండ సురేఖను కలిసిన భీమా లక్ష్మణ్

చేర్యాల, అక్షిత ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రజల హృదయాల్లో “అమ్మ”గా విశేషమైన గౌరవాన్ని పొందిన ఏకైక మంత్రివర్యులు కొండ సురేఖమ్మ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా భీమా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం పట్ల అమ్మ చూపిస్తున్న నిస్వార్థ సేవా భావం, అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని, ప్రతి సారీ అమ్మను కలిసినప్పుడు కలిగే ఆనందం, సంతోషం మాటల్లో చెప్పలేనిది అని, అమ్మ అంటే ధైర్యం,అమ్మ అంటే నమ్మకం అని అన్నారు.



## నాగయ్యను అభినందించిన బిఎల్ఆర్

**మిర్యాలగూడ,మే 6 అక్షిత ప్రతినిధి :**

మే డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత శ్రమ శక్తి అవార్డు అందుకున్న కుక్కడం గ్రామానికి చెందిన నూకపంగ నాగయ్యను స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నాగయ్యకు శాలువా కప్పి అభినందించారు. మున్ముందు కార్మికులకు యాజమాన్యాలకు వారధిగా నిలుస్తూ కార్మికుల పక్షాన పోరాటం చేయమని నాగయ్యకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. అవార్డు నాకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని నాగయ్య తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు సామా వెంకన్న, ఎన్ ఎస్పి యూనియన్ నాయకులు పరిక వెంకటేశ్వర్లు, డాక్టర్ రాములు, ఆంజనేయులు, మిర్యాలగూడ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ఒంటెపాక విక్రం ఎఫ్సీఐ యూనియన్ నాయకులు పాండునాయక్, మాడుగులపల్లి మండల అధ్యక్షుడు షేక్ అఫ్జల్, ఉత్తమ ఫోటోగ్రఫీ నంది అవార్డు గ్రహీత బొంగరాల శ్రీనివాస్ విశాఖ ఇండస్ట్రీ ఐఎన్టియుసి నాయకులు కృష్ణారెడ్డి కందుల శ్రీనివాస్ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి బుచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.





## ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

వార్త 8లో

# ప్రతి గింజను కొంటాం





## 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, నిజామాబాద్ తర్వాత అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన జిల్లాలలో నల్గొండ రెండవదని తెలిపారు. వర్షం వచ్చినప్పటికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలును పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం కొప్పోలు, గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ లారీల సమస్య ఉత్పన్నమైందని తెలుసుకొని తక్షణమే ఈ రెండు కేంద్రాలకు వెళ్లి సమస్యపై అక్కడి రైతులు, స్థానికులతో మాట్లాడారు. లారీల సమస్య లేకుండా లారీలను ఎప్పటికప్పుడు పంపించే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఒకే మిల్లుకు నాలుగైదు లారీలు పంపించకుండా ఆ పరిధిలో ఉన్న అన్ని మిల్లులకు ఒక్కో లారీ పంపించాలని, అప్పుడే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకోవడం కొనుగోలు కేంద్రాలనుండి పంపించడం సులభం అవుతుందని, లేదంటే ఒకే మిల్లుకు పంపించినట్లయితే దిగుమతి చేసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. ఒకవేళ కేటాయించిన లారీలు సరిపోకపోతే అదనంగా స్థానికంగా లారీలను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ శ్రీనివాసులు ఆమె ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ట్రాన్స్పోర్ట్ సమస్య, మిల్లర్ల సమస్య రాకూడదని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో ఇబ్బంది కాకుండా ఎప్పటికప్పుడు ప్రతిరోజు టెలికాన్ఫరెన్సు ద్వారా తాను సమీక్షించడమే కాకుండా, మిల్లర్లతో సమావేశాలు నిర్వహించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేస్తున్నామని, ఏ మిల్లుకు ఎంత దాన్యం అవసరమో పరిశీలించి పంపించడం జరుగుతున్నదని స్పష్టం చేశారు .ఇతర ప్రాంతాల నుండి దళారీలు ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అలాగే ఎవరైనా మిల్లర్లు కావాలని ఇబ్బందులు పెట్టినట్లయితే వారిపై చర్య తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరిస్తున్నామని, తనతోపాటు, పౌర సరఫరాల అధికారులు, ఇన్చార్జి రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ప్రతిరోజు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్, రెవెన్యూ అదనపు ఇన్చార్జి కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, గుర్రంపొడ్ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. కాగా కొప్పోలు, గుర్రంపోడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా నిర్వహిస్తుండగా, ఈ రెండు కేంద్రాలలో రికార్డుల నిర్వహణ,తేమ అన్ని సక్రమంగా ఉండడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# వరంగల్ లో స్వీట్స్ కారా మిక్చర్ తయారీ కేంద్రంపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీశికలతో కూడిన బృందం వరంగల్ జిల్లా గొర్రెకుంట లో శ్రీ భవాని స్వీట్స్ కారా తయారీ కేంద్రం (బెల్ బ్రాండ్) లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తయారీ కేంద్రం లో కారా స్వీట్స్ తయారు చేసే పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, ఫుడ్ హ్యాండ్లర్స్ సరైన పరిశుభ్రతను పాటించకపోవడం, హెయిర్ క్యాప్స్ హ్యాండ్ గ్లౌజ్ ఉపయోగించకపోవడం, తుప్పు పట్టిన యంత్రాలను ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించడం, గోడలు పైకప్పులో కూడిన బూజు పట్టి ఉండడం, కాలం చెల్లిన బిస్కెట్స్ ఇతర కన్ఫెక్షనరీ పదార్థాలు, శనగపప్పు లాంటివి గుర్తించడం

## పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం తీవ్ర ఆగ్రహం

వ్యక్తంచేస్తూ,అప్పటికప్పుడే సుమారు రెండు లక్షలు నలభై వేల రూపాయల విలువగల1800 కిలోల కాలం చెల్లిన శనగపప్పు, సుమారు లక్షల 50 వేల రూపాయల విలువ గల లేబుల్ డిఫెక్ట్స్ కలిగినటువంటి ఇతర కన్ఫెక్షనరీ ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ఎఫ్ ఎస్ ఎస్ 2006,చట్టం ప్రకారం సీజ్



చేసి నోటీసులు జారీ చేషారు.అనుమానిత శాంపిలను సేకరించి హైదరాబాద్ లో గల ల్యాబ్ కి పంపడం నివేదిక ఆధారంగా కల్తీ అనే నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి

## పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్

**పాల్వంచ, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇల్లు 3500 మంజూరు చేస్తున్నారని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ అన్నారు.

ఈ మేరకు గద్దల రమేష్ మంగళవారం మాట్లాడుతూ గ్రామాలలో నివసిస్తున్నటువంటి పేద ప్రజలు, భూమి, ఇండ్లు లేని నిరుపేదలను ఒకటికి రెండుసార్లు పంచాయితీ కార్యదర్శులు ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో పారదర్శకంగా ఎంపిక ఉండాలని ఎంపిక చేసిన పేర్లను ప్రతి పంచాయితీ నోటీస్ బోర్డ్ లో పెట్టాలని కోరినారు, ఎవరైనా ఎవరి పేరైనా అర్హత లేకుండా ఉన్నట్లయితే అట్టి పంచాయితీకి సంబంధించిన కార్యదర్శులను వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ ప్రజా ప్రభుత్వంలో, ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉచిత బస్సు ప్రయాణం,మహిళ పేరుమీద ఇంద్రమ్మ ఇండ్లు, ఇందిర క్రాంతి పథకం కింద ఆర్టీసీ నూతన బస్సులు, డ్వాక్రా రుణాలు ఇలా అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు, పేదల సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యపడుతుందని గద్దల రమేష్ అన్నారు.



# అనంతగిరి మండలంలో చెలరేగిపోతున్న వీధి కుక్కలు












## బయటికెళ్లాలంటే ప్రాణం గుప్పెట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి

## కుక్కల దాడులకి భయపడుతున్న ప్రజలు

**అక్షిత న్యూస్ అనంతగిరి**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో వీధి కుక్కల దాడులకి భయపడుతున్న ప్రజలు చిన్నపిల్లల నుండి పెద్దవారు కూడా వీధి కుక్కలను చూసి భయపడుతున్నారు అదే రీతిగా ప్రతి గ్రామంలో వీధి కుక్కల దాడికి 10 నుండి 20 వరకు గాయపడ్డ వ్యక్తులు ఉండొచ్చని ప్రజలు వాపోతున్నారు వారిలో చిన్నపిల్లలతో సహా గాయపడ్డారని ప్రజలు తెలియజేశారు అదే రీతిగా వాహనాలు నడుపుతూ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న వ్యక్తులను కూడా కుక్కలు వెంబడిస్తూ దాడి చేస్తూ చిన్నపిల్లలు కిరాణా షాప్ కి వెళ్ళిన బయటికి ఆడుకోవడానికి వెళ్ళిన గుంపులు గుంపులుగా కుక్కలు దాడి చేస్తున్నాయని మండల ప్రజలు తెలియజేస్తున్నారు ఇప్పటికైనా అధికారులైన నాయకులైన ఇలాంటివి జరగకుండా చూడాలని అనంతగిరి మండల ప్రజలు కోరుతున్నారు.






# తల్లాడ లో మాజీ ఆత్మ డైరెక్టర్ ని పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు, సండ్ర



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ ఆత్మ డైరెక్టర్ కేతినేని చలపతిరావు కుమారుడు సందీప్ ఇటీవల హైదరాబాదులో ప్రమాదానికి గురికాగా ఈ రోజు వారి స్వగృహం నందు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ తల్లాడ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్ మండల నాయకులు దిరిశాల దాసురావు మువ్వా మురళీధర్ రావు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన కార్పొరేటర్ చామకూరి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 19 వ డివిజన్ లో సన్న బియ్యం పథకం లబ్ధిదారుడి ఇంట్లో 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ భోజనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీతో పేదవాడు సంతృప్తిగా తింటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామనాథం రెడ్డి పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరి కోటి భాస్కర్ లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం మే 6 అక్షిత న్యూస్ :
శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెం గ్రామానికి చెందిన బండారు యాదయ్య అనారోగ్యంతో మరణించాడు. మృతుడు యాదయ్య కుమారుడు వెంకటేశ్వర్లుతో కలిసి చదువుకున్న శాలిగౌరారం లోని విజ్ఞానజ్యోతి హైస్కూల్ 2003-04 బ్యాచ్ కు చెందిన మిత్రులు బాసటగా నిలిచి 10 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమం లో కాగితాల నాగరాజు, నర్సింగ్ సతీష్, నిమ్మల శ్రీనివాస్,కావటి కృష్ణమూర్తి, పడాల సైదులు తదితరులు పాల్గొన్నారు



# 14 మంది అసిస్టెంట్ ఇంజినీర్ లకు మండలాల కేటాయింపు పూర్తి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-హౌజింగ్ శాఖ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన 14 మంది ఏఈ లు



ఖమ్మం /అక్షిత బ్యూరో :

హౌజింగ్ శాఖ బలోపేతం చేస్తూ ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన 14 మంది అసిస్టెంట్ ఇంజినీర్ లకు మండలాల కేటాయింపు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఖమ్మం విభాగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీర్లను కేటాయించిందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన ఏఇ లు కలెక్టర్ ని కలిశారు. ఈ సందర్భంగా కేటాయించిన విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.కామేపల్లి మండలానికి డి. నగేష్ నేలకొండపల్లి మండలానికి వి లింగా రఘునాధపాలెం మండలానికి జి పుష్ప చింతకాని మండలానికి టి సుప్రియ తల్లాడ మండలానికి షేక్ అస్మా ఏన్కూరు మండలానికి బి స్నేహ కల్లూరు మండలానికి ఎన్ సాయి పవన్ వేంసూరు మండలానికి ఎం. శ్రీనివాస్ ముదిగొండ మండలానికి బి సతీష్ ఎర్రుపాలెం మండలానికి పి. గోపి సత్తుపల్లి మండలానికి వి పవన్ కళ్యాణ్ పెనుబల్లి మండలానికి వై కమల్ ప్రసాద్ కూసుమంచి మండలానికి ఏ రవి తిరుమలాయపాలెం మండలానికి కే మిథున్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ కేటాయించారు. అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వెంటనే రిపోర్ట్ చేయాలని అసిస్టెంట్ ఇంజనీర్లకు ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు అప్పగించాలని వారి పనితీరు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్ డిఇ లు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు విద్యార్థులు క్రమ పద్ధతిన కృషి చేయాలి

-ప్రభుత్వ విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని వెనుకబడిన తరగతుల బాలుర బాలికల కళాశాలల వసతి గృహములలో 2024-25 సంవత్సరములో ఇంటర్మీడియెట్ చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట స్థాయి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇంటర్ లో సిహెచ్ త్రివిక్రమ్ 958/1000 కె. రేష్మ 957/1000 మార్కులు సాధించినందుకు మెమెంటో తో పాటు ఒక్కొక్కరికీ పది వేల రూపాయిల చొప్పున ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్ధవంతంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఒక్కో మెట్టు ఎక్కుతూ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఐఏఎస్ ఐపిఎస్ అధికారులు క్రీడాకారులుగా వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు.మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి జ్యోతి జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కె. రవిబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కారం కోసం ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి పత్రం సమర్పించిన మున్సిపల్ కార్మికులు



వరంగల్, అక్షిత బ్యూరో:

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటి యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ప్రిన్సిపల్ సెక్రెటరీ దివ్య, మున్సిపల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు ను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి వినతి పత్రం సమర్పించారు.వరంగల్ కార్పొరేషన్ లో గత సంవత్సరం కాలంగా కార్మికుల రిప్లేస్మెంట్ చేయకపోవడాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినారు, జవాన్ల వేతనాల పెంపుపై వివరించారు. గత కొన్ని నెలలుగా పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు ఎస్టివో ద్వారా చెల్లించడం వల్ల ఆలస్యం అవుతున్నందున వేతనాలను జనరల్ ఫండ్ ద్వారా ఇవ్వాలని కోరారు. తమ సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించారని దీనిపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జన్ను ప్రకాష్ రాష్ట్ర కమిటీ సభ్యులు బరుపట్ల మహేష్ ఆర్ సాంబయ్య బొజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ నూతన తాసిల్దార్ కృష్ణమోహన్

దుబ్బాక అక్షిత ప్రతినిధి :

రాయపోల్ నూతన తాసిల్దార్ గా కృష్ణ మోహన్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు రాయపోల్ ఎమ్మార్వోగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ సిద్దిపేట కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. కృష్ణ మోహన్ భూసేకరణ విభాగం నుంచి



రాయపోలుకు నూతన తహశీల్దారుగా బదిలీపై వచ్చారు. అనంతరం రికార్డులు పరిశీలించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

# స్పందించిన రెవెన్యూ అధికారులు 4 మట్టి టిప్పర్లు సీజ్

## పర్మిషన్లు లేకుండా మట్టిని చేర్చిన ప్రాంతాన్ని కొలతలు వేసుకొని వెళ్లిన జిల్లా మైనింగ్ ఆర్ ఐ వసుమతి

**హుజుర్ నగర్ రూరల్ అక్షిత న్యూస్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో రాత్రి పగలు తేడా లేకుండా సుమారు 15 టిప్పర్లతో అక్రమ మట్టిదందా చేస్తున్న మట్టి మాఫియాకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై స్పందించిన హుజూర్ నగర్ రెవెన్యూ అధికారులు మండల గిర్దావర్ ఎండి షరీఫ్ మరియు జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీనివాస్ తో కలిసి హుజూర్ నగర్ ఇందిరా చౌక్ వద్ద టీఎస్ 05 యు బి 6226 మామిడి సలేందర్, గ్రామం :తుంగతుర్తిఏపీ 07 టీజే 1256, బానోతు రాములు,గ్రామం :నక్క గూడెం.టీఎస్ 05 యు బి 6220వీరబోయిన అఖిల్ ,గ్రామం : తుంగతుర్తి ఏపీ 37 టి డి 8899 టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు మండల గిర్దావర్ షరీఫ్ తెలిపారు 4 మట్టి టిప్పర్లను సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

## పర్మిషన్ లేకుండా మట్టి తోలుకున్న యాజమాన్యానికి భారీ షాక్






శని ఆది సోమవారం అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయాలపై జిల్లా మైనింగ్ అధికారులకు పత్రిక విలేకరులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా అధికారి సోమవారం మైనింగ్ ఆర్ ఐ వసుమతి ని విచారణకు పంపారు. స్థానిక రెవెన్యూ అధికారులు టిప్పర్లను సీజ్ చేయడంతో అట్టి మట్టి తరలించిన శ్రీ లక్ష్మీ పార్ బాయిల్డ్ రైస్ మిల్ ప్రాంతాన్ని ఆమె పరిశీలించి కొలతలు వేసుకున్నారు. యాజమాన్యంపై కేసులు నమోదు చేసి భారీగా పెనాల్టీలు విధించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ఉద్యోగులను బదనాం చేయడం ముఖ్యమంత్రికి తగదు: - టి పి టి ఎఫ్

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఉద్యోగులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తన హోదాకు తగవని, ప్రజల అభివృద్ధిని ఉద్యోగులు అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు. ఉద్యోగుల పైన ముఖ్యమంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో డి.శ్రీనివాస్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని కోరడం సహజమని, వీలయితే సమస్యలు పరిష్కరించాలి లేదంటే సానుకూలంగా స్పందించి చర్చించాలి. అంతే కాని అసహనంతో మాట్లాడడం సరికాదని అన్నారు. ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా, హెల్త్ కార్డు అమలు చేయకుండా, మెడికల్ బిల్లులు చెల్లించకుండా సంవత్సరాలుగా ఉద్యోగులను ఆర్థికంగా వేధిస్తూ, జీవితమంతా ప్రభుత్వానికి సేవలు అందించి రిటైర్ అయిన తర్వాత పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే , ప్రభుత్వ ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నట్లుగా వక్రీకరించి ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి.. అసత్యాలను మాట్లాడడం శోచనీయం అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే ఉద్యోగులు అడుగుతున్నారు తప్ప గొంతెమ్మ కోర్కెలు, కొత్త డిమాండ్లు ఏం లేవని అన్నారు.ఇచ్చిన వాగ్దానాలు ఆరు నెలల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరమున్నర గడిచినా ఎందుకు అమలు చేయలేదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పకుండా, ప్రతిపక్షాల తో చేసినట్లుగా ఉద్యోగుల తోనే రాజకీయం చేయడం సమంజసం కాదని అన్నారు. ఉద్యోగుల పైకి ప్రజలను ఉసిగొల్పి తాత్కాలికంగా సమస్య పరిష్కారం జాప్యం చేయవచ్చేమో కానీ ఐక్యతను దెబ్బతీయలేరని, ఉద్యోగుల అభిమానాన్ని చూరగొనలేరని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రజా పాలన ఫలితాలు ప్రజలకు అందాలంటే ఉద్యోగ ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మరిచి ఉద్యోగులను, ప్రజలను వేరు చేసి చూపుతూ, ఉద్యోగుల మీద ప్రజల్లో శత్రుపూరిత వైఖరిని కలిగించేలా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# శ్రీపద్మావతి హై స్కూల్ 10వ తరగతి లో టాపర్స్ ను సన్మానించిన కాట దంపతులు..



**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

అమీనపూర్ గ్రామంలోని శ్రీ పద్మావతి హై స్కూల్లో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ , సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు.ఈ పరీక్షల్లో స్కూల్ ఫస్ట్‌గా 568 మార్కులతో బిందు, స్కూల్ సెకండ్‌గా 550 మార్కులతో దివ్య, దొరస్వామి, అలాగే ప్రీతి, సాయిరాం (535 మార్కులు) ప్రతిభ కనబరిచారు. 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరిని ప్రత్యేకంగా అభినందించి, వారికి ఉత్తమ భవిష్యత్తు ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.

# మినీ అంగన్వాడిల పదోన్నతి పట్ల హర్షం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడి టీచర్లకు అంగన్వాడి టీచర్లుగా పదోన్నతి కల్పించడం పట్ల అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)అధ్యక్షులు బొందు పార్వతి హర్షం ప్రకటించారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ తమ యూనియన్ గత కొన్నాళ్లుగా చేసిన పోరాట ఫలితమని ఆమె అన్నారు. మినీ అంగన్వాడి టీచర్లు గత కొన్నాళ్లుగా రూ.7,800లు చాలిచాలని వేతనాలతో 3, 989 మంది అంగన్వాడి టీచర్స్ పని చేశారని ప్రస్తుతం ప్రభుత్వం అంగన్వాడి టీచర్స్ కు సమానంగా పదోన్నతి పొందిన వారికి రూ,13,650లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం




హర్షణీయమన్నారు. అదేవిధంగా అర్హులైన టీచర్లకు కూడా సూపర్ వైజర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. కార్యదర్శి ఇంద్రపల్లి సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ప్రమీల స్వరాజ్యం, సైదమ్మ, అరుణ, రషిద, విజయలక్ష్మి, విజయ, రాధాబాయి ఉన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి, దివిటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, వారికున్న సందేహాలను నివృత్తి చేశారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఫార్మార్ రిజిస్ట్రర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించి, వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చుతగ్గులు వారసత్వ భూములు భూ స్వభావం, తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. కాట్రియాల జడ్. పి. హెచ్. ఎస్ వేసవి శిక్షణ శిబిరం పరిశీలనవర్ధన్నపేట మండలం కాట్రియాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పిల్లలు క్రీడలు మరియు ఇతర సహా పాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని, తద్వారా వారి శారీరక, అభిజ్ఞ సామర్థ్యాలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థుల సజాత్మకతను పెంపొందించాలని అధికారులను సూచించారు.

### దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్ర కలెక్టర్ పరిశీలన

దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పనితీరు ధాన్యం నాణ్యత రైతుల అవసరాలు, డబ్బుల చెల్లింపు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీటి అందుబాటులో ఉండాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యదర్శికంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. సమస్యలు ఉన్నాయని ధాన్యం ఎగుమతి కొరకు ప్రస్తుతం ఉన్న ఒక లారీ ట్రిప్పు బదులు మరో లారీ ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అదనంగా లారీ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను చరవాణిలో కలెక్టర్ ఆదేశించారు.

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట, ఉప్పరపల్లి, రామవరం గ్రామాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అయితే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిరుపేదలకు అందేలా జరగాలని అధికారులకు ఆదేశించారు.

### మంచినీటి సరఫరా పరిశీలన

రామవరం గ్రామంలో కలెక్టర్ నేరుగా గృహిణి తో మంచినీటి సరఫరా సక్రమంగా అవుతుందా అని అడుగగా, చివరి ఇంటి వరకు ప్రతిరోజు మంచినీరు అందుతుందని వారు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గైర్హాజరైన వైద్యులపై తాకీదులు జారీ చేయాలని సూపరింటెండెంట్ రామ్మూర్తిని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డబ్ల్యూ ఎస్ డి ఈ శ్రీనివాస్, తహసిల్దార్ విజయసాగర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి వ్యతిరేకం కాదు

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రామనర్సయ్య

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి నిన్న మీడియాలో తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా, తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని. మంగళవారం నాడు కోదాడ పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో టిపిటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాపర్తి రాంనర్సయ్య పాల్గొని మాట్లాడినారు. ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదు. ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమే. ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలి. అన్నారు ఉద్యోగులు జి. పి. ఎఫ్, టిఎస్‌జిఎల్‌ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండిగ్‌లో ఉంచడం 30 ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వానికి సేవలు అందించి రిట్మెర్డ్ అయిన పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయం

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నవి. ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె. ఎ. సి. తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి నేడు ఉద్యోగులకు మొండి చెయి చూపెడుతూ వంచిస్తున్నది. ఉద్యోగ జె. ఎ. సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతరమైనవే. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయింది. రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలి. సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరైనది కాదు. అన్నారు. ఉద్యోగులను బెధిరించి, ప్రజలకు ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేశారు. ఉద్యోగులుగా న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతాము. ప్రజల సంక్షేమానికి, హక్కులకై నిలబడతామని టీపీటీఎఫ్ తెలుపుతున్నది. రాపర్తి రామ నర్సయ్య . టి పి టి ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు. సిహెచ్. బిక్షం టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్. ఏ. హనుమంతరావు బడుగుల సైదులు టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు. తెలిపారు.



# తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం...!

## రైతులు అధైర్యపడొద్దు...!!

## అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రైతులకు అండగా ఉంటాం...!!!

## జిల్లాలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన...!!!!

## తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ ఆదేశం...!!!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలుల కారణంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం మంగళవారం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన తహసీల్దార్ లకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తానేదార్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, కేంద్రంలో అకాల వర్షానికి ఏమైనా ధాన్యం తడిసిందా? లారీలు అందుబాటులో ఉన్నాయా? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోళ్లు పూర్తి కాగానే కాంటా వేసి మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ వివరాలను నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా అన్ని మండలాల తహసీల్దార్ లు ఆయా మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో పీఏసీఎస్, ఎంఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించారు. ఈ మేరకు దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, లింగాల ఘనపురం మండలంలోని చీటూరు, పటేల్ గూడెం, కుందారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించగా, చిల్పూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించేందుకు సిద్ధం చేశామని పేర్కొన్నారు. తరిగొప్పుల మండలంలోని సోలీపురం, పోతారం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించగా, జనగామ మండలంలోని వడ్లకొండ, అడవికేశ్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించగా, అదే విధంగా జాఫర్గఢ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించగా, ఇదే క్రమంలో పాలకుర్తి మండలంలోని విస్నూర్, చెన్నూర్, మంచుప్పుల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించగా, నర్మెట మండలంలోని కన్నెబోయినగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా, కేంద్రంలోని ధాన్యం బస్తాలను మిల్లుల తరలింపుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. రైతులందరికీ ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా ఏ రైతుకూ కూడా అకాల వర్షం, ఈదురు గాలుల కారణంగా ధాన్యం తడిసినచో అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కేంద్రాల పర్యవేక్షణలో ఆర్డీఓ వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్ అధ్యాపకుడు జిల్లా రాంప్రసాద్‌కు డాక్టరేట్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం అధ్యాపకులు ఖమ్మం నగర వాసి జిల్లా రాంప్రసాద్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇంపాక్ట్ ఆఫ్ మైక్రో ఫైనాన్స్ ఇంటర్వెన్షన్ ఆన్ సోషియో ఎకనామిక్ కండీషన్స్ఆఫ్ బెనిఫిసియరీస్-ఏ స్టడీ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ తెలంగాణ స్టేట్ అనే



అంశంపై ఓయు కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి సంధ్యారాణి పర్యవేక్షణలో పరిశోధనా సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా కామర్స్ విభాగాధిపతి డా.సర్వేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి,డా.బానోత్ రెడ్డి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఏఆర్ సత్యవతి ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డా.ఎం సునంద వివిధ విభాగాల అధ్యాపకులు డా.రాంప్రసాద్ కు అభినందనలు తెలిపారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ప్రముఖ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా వేడుకలు

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ





వేడుకల్లో పలు రాజకీయ ప్రముఖులు పాల్గొనడం విశేషం. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు సొంటిరెడ్డి పున్నరెడ్డిలు హన్మంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, యువజన నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి కూడా ఈ వేడుకలకు హాజరై హన్మంత్ రెడ్డిని అభినందించారు. కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి, శుభాకాంక్షల వర్షం కురిపించిన ఈ వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నేతలు, యువజన కాంగ్రెస్, %×చీఖజ, చీూఖ×% నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి నాయకత్వంపై హాజరైన నాయకులు ప్రశంసలు గుప్పించారు. ఆయన బాధ్యతతో కూడిన రాజకీయ కృషి, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతతో పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారన్నారు.



# సీఎస్ రామకృష్ణరావుకి మంత్రి సురేఖ అభినందనలు

## రాష్ట్ర పురోగతికి మీ అపార అనుభవం అవసరమని వ్యాఖ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ నూతన సీఎస్ గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ రామకృష్ణరావుకి రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలిపారు. ఆయన సీఎస్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మంత్రి సురేఖను సెక్రటేరియట్ లోని ఆమె ఛాంబర్ లో మంత్రి శ్రీధర్ బాబు తో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఆయన్ను సన్మానించి. సురేఖ, సీఎస్ రామకృష్ణరావుకి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సురేఖ మాట్లాడుతూ.రాష్ట్ర పరిపాలన విభాగంలో, తెలంగాణ ఆర్థిక కార్యకలాపాల్లో సీఎస్ రామకృష్ణరావుకి ఉన్న అపార అనుభవం త్వరలో తమ ఎండోమెంటు డిపార్టుమెంటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కాళేశ్వరం సరస్వతీ నది పుష్కరాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు రామకృష్ణరావు కృషి చేయాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకి రామకృష్ణరావు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా కొలన్ హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా 130 డివిజన్ సుభాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికిరణ్ పటేల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరణ్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాన్ మానసిక వికలాంగుల గృహం లో కేక్ కట్ చేసి పండ్లు పంచడం జరిగింది. సుభాష్ నగర్ డివిజన్ నుండి భారీ ఎత్తున తరలి వెళ్లి హన్మాంతన్న కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భాస్కర్ రెడ్డి నర్సింహా రెడ్డి, నగేష్ రెడ్డి, రాజు చారి, గురువా రెడ్డి, సత్తి రెడ్డి, యాసిన్ యూసఫ్, రమ్య, ప్రసన్న,, అర్చన ఆఫ్సార్, యూత్ నాయకులు హరి, శ్యామ్ వాసు, నాగేందర్ అశ్రఫ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు...



# ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ మరియు కర్క తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ పౌరసత్వం లేని పరిస్థితిలో అబద్ధపు పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం అందింది ఇది రాష్ట్ర భద్రతలకు ఉప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము, ఈ విధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండడమే కాకుండా కొన్నిచోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉంది, ఇది స్థానిక ప్రజల భద్రతకు సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించగలదు అందువల్ల మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి వారిని గుర్తించడంతోపాటు తగిన చర్యలు తీసుకోవాలని, మా యొక్క డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు మన్నె సత్య వర్ధన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట బాలరాజ్, ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు కురారం బాల నరసయ్య, మడికొండ శ్రీనివాస్ రావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అప్పల బాబు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి, పంగ సిద్ధి లింగం, జూపల్లి కార్తీక్ రెడ్డి, భూత అధ్యక్షులు, బాల్ రెడ్డి, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆవుల అజిత్ కుమార్, యాసరేణి శ్రీనివాస్ యాసరేణి గణేష్, పండుగ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ, మే 6 అక్షిత ప్రతినిధి :**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు పీడిత ప్రజల, ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత అమరజీవి మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ మిర్యాలగూడలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోబీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కులమట్టయ్య, నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, ధీరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన ఓంకార్ శత జయంతి ఉత్సవాలు మే 12న వరంగల్ జిల్లా వాచాపూర్ లో ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర అమోఘమైనదన్నారు. మే 12న మచ్చాపూర్ లో జరిగే మద్దికాయల ఓంకార్ శతజయంతి వారోత్సవాల ప్రారంభ సభను జయప్రదం చేయాలన్నారు. మే 12న ఉదయం 11 గంటలకు ఓంకార్ జన్మస్థలమైన జ్యోతి తీసుకొని నర్సంపేటకు వెళ్లి అక్కడ నుండి శతజయంతి వారోత్సవాల ప్రారంభ సభ జరుగుతున్న సభ స్థలానికి జ్యోతి అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంసిపిఐయు నల్గొండ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో జ్యోతి, కిరణ్, ఇమ్మానియేల్, రవి, వీరన్న, సందీప్, శారద, సాలమ్మ, శ్రీను నాయక్, మచ్చ సైదులు, దోరేపల్లి కాశయ్య రమేష్ జానకిరాములు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. తడిసిన ధాన్యం

## ఆందోళనలో రైతులు



**మరిపెడ అక్షిత ప్రతినిధి:**

మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలోని స్థానిక ఐకెపి సెంటర్ లో మంగళవారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం రాశులు తడిసి పోయాయి. కల్లం పై పోసిన రాశుల కిందకు వర్షపు నీరు చేరడంతో ధాన్యం తడిసింది. కల్లంపై పలుచగా పోసిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం వర్షం పడడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు ధాన్యం తడవకుండా నానాపాట్లు పడ్డారు. వర్షానికి కొంత మేర ధాన్యం తడిసింది. అకాల వర్షం అన్నదాతలలో అనునిత్యం ఆందోళన రేకెత్తిస్తుంది. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.వెంటనే ధాన్యం కొనుగోలు చేసి ,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇన్ని రైతులు రాత్రి పగలు కష్టపడి పండించిన ధాన్యం వర్షపు నీళ్ళతో తడుస్తుంటే రైతుల బాధలు ఎవ్వరితో చెప్పుకోవాలో అర్థంకాక కన్నీరు మున్నిరవుతున్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ఐకెపి సెంటర్లలో ఆరిపోయిన వడ్లను కొనుగోలు చేయాలని కోరుకుంటున్నారు.

